ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలిసినా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు

TGTEL/25/A1132

మానవాళికి
# జనం వార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనం వార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహ,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | గురువారం | 25.12.2025 | సంపుటి : 1 | సంచిక : 179 | పేజీలు : 8 | వెల : 2/- | ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్



## ఇస్రో బాహుబలి
### ప్రయోగం విజయవంతం

బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం

అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

**తిరుపతి, డిసెంబర్ 24 :** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్–2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్–2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం.


మిగతా 10లో

## నేనున్నంత కాలం..
# నీకు అధికారం కల్లే

### రాష్ట్రంలో బీఆర్ఎస్, కేసీఆర్ ఇక గత చరిత్రే
### కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
### వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా

- నన్నూ.. నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా
- నీలాంటి వారిని చాలామందిని చూసా.. గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా
- కొడంగల్ సభలో ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

03




తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు.

## సర్పంచ్‌లకు సీఎం శుభవార్త

- పెద్ద పంచాయితీలకు 10లక్షలు, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని : సీఎం రేవంత్‌రెడ్డి

02



10

## ఢిల్లీలో గాలి స్వచ్ఛంగా లేదు

- కనీసం ప్యూరిఫైయర్లపై జీఎస్టీని తగ్గించలేరా?
- కేంద్రంపై కోర్టు ఆగ్రహం



## భారత్‌తో గొడవలు కోరుకోవడం లేదు

- బంగ్లాదేశ్ ఆర్థిక సలహాదారు సలేహుద్దీన్ అహ్మద్
- భారత్ నుంచి 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం

10

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం పొరుగుదేశమైన భారత్‌తో సత్సంబంధాలు మాత్రమే కోరుకుంటోందని ఆ దేశ ఆర్థిక సలహాదారు డాక్టర్ సలేహుద్దీన్ అహ్మద్ అన్నారు. ఇటీవల బంగ్లాలో భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై సలేహుద్దీన్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం భారత్ వంటి పెద్ద పొరుగుదేశంతో గొడవలు కోరుకోవడం లేదన్నారు.


## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక
# నికృష్టపు మాటలు

- రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సీఎం
- సీఎం వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 24 :** 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్రృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి..

మిగతా 2లో



## మీ సహాయం అక్కర్లేదు

- చాలా దాటుకుని వచ్చాను
- శివాజీ కామెంట్స్‌పై అనసూయ కామెంట్స్

02

## తెలుగు రాష్ట్రాల్లో
# చలి పంజా

**రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి.



02



## మేడారం మహాజాతరకు
# ముమ్మర ఏర్పాట్లు

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

04

## పంచాయతీలకు
# వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

గ్రామ పంచాయతీలకు నెల రోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.



03



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# బుద్ధి చెప్పారు

- రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
- బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు

**మెదక్, డిసెంబర్ 24 :** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2లో

## సాగు భూములకే
# రైతు భరోసా

ఉపగ్రహ చిత్రాల ద్వారా గుర్తింపు

జనవరిలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం పునఃప్రారంభం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** రాష్ట్రవ్యాప్తంగా యాసంగిలో సాగవుతున్న పంట భూములను ఉపగ్రహ చిత్రాల ద్వారా గుర్తించి.. రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాల క్రోడీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని, ఆ నివేదిక

మిగతా 2లో



# సాగు భూములకే రైతు భరోసా

(మొదటిపేజీ తరువాయి)



వచ్చిన తర్వాతనే రైతు భరోసా నిధులు ఖాతాలలో జమ చేస్తామన్నారు. జనవరిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునఃప్రారంభిస్తామని, అందుకు ఏర్పాట్లుచేయాలని ఆదేశాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వ యాంత్రీకరణ పథకానికి రాష్ట్ర వాటా నిధులు సమకూర్చడం ద్వారా రైతులకు రాయితీపై యంత్రాలు, పరికరాలు అందజేస్తామని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో శాఖ పురోగతిపై మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు జనవరి మొదటి వారంలో మండలాల వారీగా పర్యటించి, రైతులకు అందుతున్న రాయితీలు, యాంత్రీకరణ పథకం దరఖాస్తులు, యూరియా యాప్ అమలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. అన్నదాతల సమస్యలను నేరుగా తెలుసుకుని.. తక్షణమే పరిష్కారాలు చూపాలన్నారు. ఐదు జిల్లాల్లో యూరియా యాప్ సమర్థంగా అమలవుతోందని, త్వరలోనే యాప్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. ప్రతిపక్ష నాయకుల అబద్ధపు ప్రచారాలతో యాప్ అమలులోలేని జిల్లాలలోని రైతులు యూరియా ఎక్కువగా కొంటున్నారని మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. యాప్ ద్వారానే అవసరమైన మేరకు కొనుగోలు చేయొచ్చని, రైతులెవరూ అనవసర భయాందోళనకు గురికావొద్దని విన్నవించారు.

# సర్పంచ్‌లకు సీఎం శుభవార్త

- పెద్ద పంచాయితీలకు 10లక్షలు, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 24 :** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాల న్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దు తాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందు తుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబా టులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

- రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
- బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు



**మెదక్, డిసెంబర్ 24 :** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు. 'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించిండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



# తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

(మొదటిపేజీ తరువాయి)

సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్త హత్య

## వీరన్న హత్య కేసులో అసలుగుట్టు రట్టు

**మహబూబాబాద్, డిసెంబర్ 24 :** జిల్లాలో కేసముద్రం మండలం బోడమంచ్యా తండాలో వీరన్న అనే వ్యక్తి దారుణ హత్యలో అసలు దోషి భార్యే అని తేలింది. ఆమె హత్య చేసినట్లు గుర్తించారు. వీరన్న హత్యకు గురవడం తీవ్ర కలకలం సృష్టించింది. ఈ హత్యలో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రియుడితో కలిసి భార్య విజయే భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భర్తను హత్య చేసి ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. అయితే మృతుడి పేరుపై ముందే రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ చేయించారు భార్య విజయ, ఆమె ప్రియుడు ఆర్ఎంపి డాక్టర్ భరత్. ఈ కారణంగానే భర్తను దారుణంగా హత్య చేసినట్లు విచారణలో పోలీసులు తేల్చారు. మరోవైపు వీరన్న హత్యతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడి బంధువులు గ్రామంలో ఆందోళనకు దిగారు. వీరన్న హత్యకు కారకుడైన ఆర్ఎంపీ వైద్యుడు భరత్‌కు చెందిన రేకుల షెడ్డును ధ్వంసం చేశారు. అంతేకాకుండా ఓ బైక్‌ను కూడా మృతుడి బంధువులు దహనం చేశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు గ్రామంలోకి చేరుకుని వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితి. తమకు న్యాయం కావాలంటూ వీరన్న బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# మీ సహాయం అక్కర్లేదు

- చాలా దాటుకుని వచ్చాను
- శివాజీ కామెంట్స్‌పై అనసూయ కామెంట్స్



**హైదరాబాద్, డిసెంబర్ 24 :** హీరోయిన్‌ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో బుధవారం శివాజీ ప్రెస్‌మీట్ పెట్టి, తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తూ, తాను నటి అనసూయను ఏమీ అనలేదని ఆమె అనవసరంగా ఇందులోకి వచ్చారని అన్నారు. దీనిపై అనసూయ స్పందించారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో వీడియోను పంచుకున్నారు.'త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా' అని తనని ఉద్దేశిస్తూ నటుడు శివాజీ చేసిన తాజా వ్యాఖ్యలపై నటి అనసూయ ఘాటుగా స్పందించారు. చాలా సందర్భాల్లో చాలా దాటుకుని వచ్చాను. మీ సపోర్ట్ నాకు అక్కర్లేదు. నన్ను నేను ఎలా రక్షించుకోవాలో నాకు తెలుసని అన్నారు. ఇటీవల నేను ఓ వస్త్ర దుకాణం ఓపెనింగ్‌కు వెళ్లాను. అక్కడ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాను. ఆయనకు అనిపించింది చెప్పినప్పుడు నాకు అనిపించింది నేను చెప్పా. ఈరోజు ఒక్కరే కూర్చొని. బాధితుడిగా నటిస్తున్నారు. ఆయన వ్యవహారశైలి 'నార్సిసిస్ట్'లా ఉంది. దీన్నే అతి తెలివి అంటారు. ఒక్క మాటలతో చెప్పాలంటే, చేతగానితనంతో మాట్లాడుతున్నారు. అదేమంటే ఫేక్ ఫెమినిస్ట్‌లని మాపై ముద్రవేస్తారు. అసలు ఫెమినిజం అనేది లేదు. ఇక్కడ అందరికీ సమాన హక్కులు ఉండాలి. స్త్రీ, పురుషులు ఉంటేనే ప్రకృతి ముందుకు వెళ్తుంది. ఈ కాలంలో కూడా దుస్తుల గురించి మాట్లాడటం చేతగానితనం. స్వీయ నియంత్రణ లేని వాళ్లు, అభద్రతాభావంతో బతికే వాళ్లు మాత్రమే ఎదుటి వాళ్లపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తారు. ఈ రోజు సానుభూతి పోగు చేసుకుని ఒక్కరే మీడియా ముందు కూర్చొన్నారు. పాపం ఆయనకు అదే కావాలి. నేను కూడా హీరోయిన్‌నే. ఒకట్రెండు సినిమాల్లో లీడ్ రోల్‌చేశా. హీరోయిన్లు మంచిగా దుస్తులు వేసుకోవాలని ఆయన చెబుతున్నారు. మీరు ఏం వేసుకోవాలో నేను చెబుతున్నానా? మేము చిన్నపిల్లలం కాదు. మా హక్కులు మాకు తెలుసు. మా ఇష్టానికి మమ్మల్ని బతకనీయండి. నా పేరు ఎత్తలేదు కానీ, అందరినీ ఉద్దేశించి అన్నారు కదా! చాలా మంది హీరోయిన్స్ లాగే నేనూ గ్లామర్‌గా ఉండాలనుకుంటున్నా అని అన్నారు. నన్ను బాగా చూసుకునే భర్త, స్నేహితులు ఉన్నారు. మీలాంటి వాళ్ల సాయం అస్సలు అక్కర్లేదు. ఇప్పుడు నాపై కామెంట్‌లు చేసిన వారితో పాటు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన పెద్ద మనిషికి కూడా చట్టపరంగా నోటీసులు వస్తాయి' అని అన్నారు. మరోవైపు నటి నిధి అగర్వాల్ కూడా ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. 'బాధితులపై తప్పు నెట్టడాన్నే అతి తెలివి అంటారు' అంటూ పోస్ట్ పెట్టారు.

# తల్లిదండ్రుల ఫోన్లకు ఇంటర్ మోడల్ హాల్‌టికెట్లు

- సెకండియర్ హాల్‌టికెట్లపై ఫస్టియర్ మార్కుల లింక్
- ఇంటర్ బోర్డు కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు ఇంటర్ బోర్డు పలు వినూత్న చర్యలు చేపట్టనుంది. ఇప్పటివరకు విద్యార్థులు కళాశాలకు హాజరయ్యారని లేదా గైర్హాజరయ్యారని ప్రతిరోజూ తల్లిదండ్రుల ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్న బోర్డు అధికారులు.... తాజాగా మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరం హాల్‌టికెట్లపై ఫస్టియర్ మార్కుల లింక్ ఇస్తారు. దీని వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలు ఫస్టియర్‌లో ఏ సబ్జెక్టుల్లో పాసయ్యారు? వేటిలో తప్పారో తెలుసుకోవచ్చు. దీంతో 10 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది వరకు ప్రశ్నపత్రాలను ముద్రించి... ప్రింటర్ నుంచి ఇంటర్ బోర్డుకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేవారు. దీనివల్ల కొన్నిసార్లు ప్రశ్నపత్రాల బండిళ్లు తారుమారయ్యేందుకు అవకాశముండేది. ఈసారి ప్రింటర్ నుంచి నేరుగా జిల్లా కేంద్రాలకే తరలిస్తారు. ప్రశ్నపత్రాలను తరలించే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేస్తున్నారు. దాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తారు.

# గుజరాత్ నుంచి తీసుకువచ్చి పిల్లల విక్రయం

## మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే

- రాష్ట్రంలో బీఆర్ఎస్, కేసీఆర్ ఇక గత చరిత్రే
- కేసీఆర్వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా
- నన్నూ.. నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా
- నీలాంటి వారిని చాలామందిని చూసా.. గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా
- కొడంగల్ సభలో ఘాటు విమర్శలు చేసిన రేవంత్



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 24 :** తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మొదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మా ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు. సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.

## పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్, డిసెంబర్ 24 :** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచా యతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారం

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24 :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చిరుతల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తరచుగా చిరుత సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచరిస్తున్న గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లాలన్నా, రాత్రుళ్లు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిరుత ఎప్పుడు, ఎక్కడి నుంచి వస్తుందో తెలియక ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకున్న బిక్కుబిక్కుమంటూ ప్రజలు గడుపుతున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. రాత్రి ఓ బండపై ఉన్న చిరుతను అటువైపు వెళ్తున్న కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. గ్రామంలో చిరుత కనబడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రుద్రంగి, మర్రిమడ్ల, మనాల ప్రాంతంలో చిరుతలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు ధృవీకరించారు. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వీలైనంత తొందరగా చిరుతను బంధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఒంటరిగా వెళ్లరాదన్నారు.

## మహిళపై లైంగిక వేధింపుల కేసు

**మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్**

**తిరువనంతపురం, డిసెంబర్ 24 :** మలయాళ చిత్ర దర్శకుడు, మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్ అయ్యారు. మహిళపై లైంగిక వేధింపుల కేసులో ఆయన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు . అయితే, కాసేపటికే అతను బెయిల్‌పై విడుదలైనట్లు చెప్పారు. ఇటీవలే జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ కేరళ కోసం మలయాళ చిత్రాలను ఎంపిక చేసే ప్రక్రియ కోసం కుంజు ఓ హోటల్‌లో బస చేశారు. ఆ సమయంలో ఓ మహిళను కుంజు లైంగిక వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఈ నెల ఆరంభంలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కుంజు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఆ సమయంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ కేసులో కుంజు ఇప్పటికే కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందడంతో.. అతన్ని విడుదల చేశారు.

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దుకు హైకోర్టు నిరాకరణ

**తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా**



**హైదరాబాద్, డిసెంబర్ 24 :** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

## ఓటిఎస్‌ను వినియోగించుకోండి

**కమిషనర్ ఆర్‌వీ కర్ణన్**

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తూ పురపాలక శాఖ వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఓటీఎస్‌కు అర్హులని, ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకు ఓటీఎస్ గడువు ఉందని పేర్కొన్నారు. విలీన మునిసిపాల్టీల పరిధిలోనూ మాఫీ వర్తిస్తుందని, పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బల్దియా పౌర సేవ కేంద్రాలు, బిల్ కలెక్టర్లు, మీ సేవా, ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా పన్ను చెల్లించవచ్చన్నారు. కాగా, ఈ నెల 4వ తేదీన పురపాలక శాఖ ఓటీఎస్ ఉత్తర్వులు జారీ చేయగా, జీహెచ్ఎంసీ బయటక చెప్పకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పౌరుల నుంచి పూర్తి పన్ను వసూలు చేసే క్రమంలోనే జీఓ విడుదలను రహస్యంగా ఉంచారా? మరేదైనా కారణం ఉందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఓటీఎస్ జీఓ బహిర్గతం కావడంతో 90 శాతం వడ్డీ మాఫీ పోను మిగిలిన పన్ను బకాయి ఆన్‌లైన్‌లో కనిపిస్తోంది.



## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్

**నిజామాబాద్, డిసెంబర్ 24 :** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.



## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఏఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

- ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

**హైదరాబాద్, డిసెంబర్ 24 :** ఏఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఏఐ వచ్చింది. ఈ ఏఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

- చల్లటి చలిలో యూరియా కోసం క్యూ
- నర్సింహులుపేట మండలంలో రైతుల కష్టాలు

**వరంగల్, డిసెంబర్ 24 :** యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాసంగి పంటల సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మొక్కజొన్న, వరి పంట సాగుతో పాటు పలు పంటలకు యూరియా అవసరం ఉండడంతో బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి తోపులాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి!



**ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజ అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది. చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయి.**

ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశారు. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మిం చిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అంది స్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే.

ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి.

హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీ సహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

## దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జి




**వాషింగ్టన్, డిసెంబర్ 24 :** హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాలని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# ఆరావళి పర్వత విధ్వంసాన్ని అడ్డుకోవాలి

- దేశ పర్యావరణానికి విఘాతం కలిగించరాదు
- కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు




**హైదరాబాద్, డిసెంబర్ 24 :** ఢిల్లీకి సమీపంలోని అరావళి పర్వత శ్రేణుల్లో కార్పొరేట్ల హిల్ హౌస్‌లు పెరిగిపోతున్నాయని, పర్యావరణానికి, నీటి వనరులకు ఇది తీవ్ర నష్టమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరాయవారణ విధ్వంసానికి పరాకాష్ట అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. ఆరావళి విధ్వంసాన్ని అడ్డుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు తప్పదన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కంలను ప్రయివేటు పరం చేసేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. తాజాగా ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు కేంద్రం ఆమోద ముద్ర వేసుకుందని, వాటి పరిణామా లు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని హెచ్చరించారు. వాటికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులన్నింటిని, పార్టీలను కలుపుకుని దేశవ్యాప్త పోరాటాలను నిర్వహించబోతు న్నామని తెలిపారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదని, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని వివరించారు. అదాని, అంబాని, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పా టును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. 'విబి జి ఆర్‌ఎఎంజి' చట్టం రాష్ట్రాలకు పెనుభారంగా మారబో తోంద ని, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చు చేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబోతున్నాయని నొక్కి చెప్పారు. 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు సబ్‌కీ బీమా కరోడ్‌పతికా రక్ష' అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయని, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందని, ప్రమాదా లు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. నిజమైన దేశభక్తులు ఎన్‌డిఎ, దాని మిత్రపక్షాలు కాదని, దేశ రక్షణ కోసం కొట్లాడుతు న్న కమ్యూనిస్టులు, లౌకికశక్తులు, ప్రజలు నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. బిజెపి చేతుల్లో ఇసి పావుగా మారిందన్నారు.



## బీజేపీ విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ

### రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపో వడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

## మేడారం మహాజాతరకు ముమ్మర ఏర్పాట్లు

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



**ములుగు, డిసెంబర్ 24 :** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.



## అమెరికా నార్త్‌కరోలినాలో కూలిన వ్యాపార జెట్

### విమానంలోని ఏడుగురు దుర్మరణం

**న్యూయార్క్, డిసెంబర్ 24 :** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం తర్వాత విమానం పేలి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం గ్రెగ్ బిఫిల్ నడుపుతున్న కంపెనీకి రిజిస్టర్ చేయబడిన సెస్నా అ550 విమానం షార్లెట్‌కు ఉత్తరాన 72 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టేట్స్‌విల్లే ప్రాంతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. కానీ ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు, మేఘావృతమైన వాతావరణం ఉందని వాతావరణ సంస్థ నివేదించింది. పోస్ట్ చేసిన ట్రాకింగ్ డేటా ప్రకారం, విమానం ఉదయం 10 గంటల తర్వాత విమానాశ్రయం నుండి బయలుదేరింది, కానీ తిరిగి ల్యాండ్ అయ్యే ప్రయత్నంలో కూలిపోయి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంపై జాతీయ రవాణా భద్రతా బోర్డు ,ఎఫ్ఎ దర్యాప్తు ప్రారంభించాయి.

## 'సృష్టి' కేసులో బెయిల్‌పై వచ్చి.. చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్:** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. "గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది" అని డీసీపీ తెలిపారు.

# వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన
# బాధ్యత ప్రతి ఒక్కరిది

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు
- బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాధలుగా చేయద్దు
- రాచకొండ పోలీస్ కమిషనరేట్, సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం
- పోలీసుల సేవలకు కృతజ్ఞతలు తెలిపిన వృద్ధులు



**కుషాయిగూడ, డిసెంబర్ 24 (జనంవార్త) :** రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా వృద్ధుల సహాయం,సంరక్షణ కోసం రూపొందించిన అత్యున్నతమైన "గోల్డెన్ కేర్" కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బుధవారం లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన వృద్ధుల ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తమకు ఎన్ని కష్టాలు ఎదురైనా బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాధలుగా చేయకూడదని ఆయన హితువు పలికారు. ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో 244 మంది వృద్ధులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో సోలి ఐ కేర్,సౌజన్య డెంటల్, మా ఈ.ఎన్.టి వారి సహకారంతో జనరల్ మెడిసిన్,కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్,డెంటిస్ట్రీ, ఆప్తాల్మాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులు వృద్ధులకు వైద్య సేవలు అందించారు.అలాగే %జుజ+%,ఈసిజి రక్తపోటు,రాండమ్ బ్లడ్ షుగర్ వంటి కీలక రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం పట్ల తమ అంకితభావాన్ని వ్యక్తం చేసిన అధికారులకు వృద్ధులు అభినందించారు.ఒకే చోట అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించినందుకు లబ్ధిదారులు రాచకొండ కమిషనర్ కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరాన్ని ఆర్కెఎస్సి జాయింట్ సెక్రటరీ రాధికానాథ్, ఆర్కెఎస్సి చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి, కె. సూర్యనారాయణ, కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓ,నెరేడ్‌మెట్ ఎస్‌హెచ్‌ఓ, జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ,కీసర ఎస్‌హెచ్‌ఓలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ సి.హెచ్. శ్రీధర్,ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకట రమణ, కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి,ఉమెన్ సేఫ్టీ ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### రాచకొండ పోలీస్ కమిషనర్‌ను సన్మానించిన చర్లపల్లి కాలనీల సమాఖ్య

అడిషనల్ డీజీపీగా పదోన్నతి పొందిన డిజిపి రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ను బుధవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన వృద్ధుల ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ బాబు చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి ఆధ్వర్యంలో సుధీర్ బాబు కు శాలువ కప్పి పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్, వైష్ణవి ఎంక్లేవ్,సాయి నగర్, నాగార్జున నగర్ తదితర కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# గిట్టుబాటు లేని వరి

- తరుగు-తేమ పేరిట రైతుల రక్తం పీల్చే దందా
- కొనుగోలు కేంద్రాలున్నా ధరల దోపిడీ
- అశ్వారావుపేట రైతుల ఆవేదన ఉప్పొంగుతోంది

**అశ్వారావుపేట, డిసెంబర్ 24:** ధాన్యం పండిస్తే జీవనం నిలబడుతుందనే ఆశే ఇప్పుడు రైతుకు భారంగా మారింది. సరైన గిట్టుబాటు రావడం లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు పేరుతో నష్టపోతున్నామని రైతులు తీవ్రంగా మొరపెట్టుకుంటున్నారు. "ఎందుకు ఈ పంట?" అంటూ రైతు నోటి నుంచి వెలువడుతున్న ప్రశ్నలు వారి వేదనను స్పష్టంగా చెబుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలంలోని అనేక గ్రామాలలో రైతులు పండించిన వరి ధాన్యానికి తగిన ధర లభించడం లేదు. తరుగు, తేమ, కమిషన్లు అంటూ వ్యాపారస్తులు ఇష్టానుసారంగా కోతలు పెడుతూ దండుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తూ ధరలను అడ్డగోలుగా తగ్గిస్తున్నారని, తరుగు-తేమ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని రైతులు అంటున్నారు. తూకాల్లో కోతలు, నాణ్యత పేరుతో తిరస్కరణలు, ఆలస్య చెల్లింపులుఈ మూడింటితో రైతు నడుము విరుగుతోందని వాపోతున్నారు. పెట్టుబడులు తిరిగి రాక, అప్పుల భారంతో పంట పొలాల మధ్యే రైతు అల్లాడిపోతున్నాడు. విత్తనం నుంచి ఎరువుల వరకు, సాగునీటి ఖర్చుల నుంచి కూలీల వరకూ అన్నీ పెరిగాయి. కానీ పండిన పంటకు మాత్రం ధర లేదు. పంటను చూసి కంటనీరు పెట్టుకునే దశకు రైతు చేరాడని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నాయి. "పండిస్తే నష్టమే అయితే బతకేది ఎలా?" అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, వరికి తగిన ధరను ఖరారు చేసి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తరుగు-తేమ పేరిట జరుగుతున్న మోసాలను అరికట్టి, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు. గిట్టుబాటు లేకపోతే వ్యవసాయం నిలవదని, రైతు నిలబడకపోతే రాష్ట్ర ఆహార భద్రతే ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తున్నారు.



# యేసు బోధనలు విద్యార్థులకు స్పూర్తి దాయకం

### విశ్వశాంతిలో క్రీస్తు జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, డిసెంబర్ 24 :** యేసు క్రీస్తు బోధనలు విద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలో సహాయపడతాయనీ విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.బుధవారం విశ్వశాంతి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ఖ్యాతిని గుర్తు చేసే గీతాలకు నృత్యాలు చేశారు. కేకు కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ బోధనలు అలవర్చుకుంటే విద్యార్థులు స్నేహితులతో, ఉపాధ్యాయులతో సౌహార్దంగా ఉండడం నేర్చుకుంటారు. యేసు బోధించిన ప్రేమ వల్ల మనం ఇతరులను గౌరవించడం నేర్చుకుంటాం. క్షమ వల్ల కోపం, ద్వేషం దూరమవుతాయి. నిజాయితీ వల్ల మన జీవితం వెలుగొందుతుందన్నారు. క్రిస్మస్ ట్రీ, కేక్, స్టార్ ప్రాధాన్యతలను వివరించారు.

# సలిగంటి శ్రీను నియోజకవర్గ బాధ్యతలు స్వీకారం

### మాదిగ సంక్షేమం కోసం కొత్త నాయకత్వం



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 24:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ ఆధ్వర్యంలో సలిగంటి శ్రీను నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించారు. నియామకాన్ని రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రమేష్ మాదిగ ఆదేశాల ప్రకారం పూర్తి చేశారు. సలిగంటి శ్రీను మాట్లాడుతూ, మాదిగ జాతి సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేసి, భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గంలో మాదిగ జాతిని ముందుకు నడిపేందుకు తాను పని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రమేష్ మాదిగకు, జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ బి.నాగరాజు

**అశ్వారావుపేట, డిసెంబర్ 24 :** జీవకోటి మనుగడకు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు అన్నారు. మనుషుల మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్న కాలుష్యాన్ని తగ్గించి, పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే ప్రజల్లో అవగాహన, చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-2026 అంశంపై మున్సిపల్ సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ, స్వఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రజలకు తడి-పొడి చెత్త వేరు చేయడం, చెత్త నిర్వహణ విధానాలు పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్‌పీలు (రిసోర్స్ పర్సన్స్)పై ఉందన్నారు.పట్టణ పరిశుభ్రత ఒక్కరి బాధ్యత కాదని,మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి కర్తవ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎంసీ శాంతకుమారితో పాటు ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రేమ జంట అరెస్ట్

**హైదరాబాద్:** నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రేమ జంటను పోలీసులు అరెస్ట్ చేశారు. చిక్కడపల్లి పీఎస్ పరిధిలో హెచ్‌న్యూ (హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్) పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రేమ జంటతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ముగ్గురు పెడ్లర్లు, ఒక వినియోగదారుడు ఉన్నారు. వారి నుంచి 22 గ్రాముల హైడ్రోఫోనిక్ గంజాయి, 5 గ్రాముల ఎండీఎంఏ, 5.5 గ్రాముల ఎక్స్‌టసీ పిల్స్, 6 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇమాన్యుయేల్ కొండాపూర్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సుస్మిత అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అతడితో కలిసి ఉంటోంది. ఈ ప్రేమ జంట.. విలాసాలకు అలవాటు పడి మత్తు పదార్థాలను విక్రయిస్తోంది. డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ తెప్పించి క్రిప్టో కరెన్సీలో చెల్లింపులు చేపట్టారు. ప్రధాన సరఫరాదారు సాయికుమార్‌తో కలిసి డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

- ప్రేమ, దయ, శాంతి సందేశాలతో శ్రేయస్సుకు పునాది
- సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించాలి
- ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రతి హృదయంలో శాంతి



**ఖమ్మం, డిసెంబర్ 24 :** ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమని, సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకం అని అన్నారు.నామ నాగేశ్వరరావు తెలిపారు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రైస్తవుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకోబడినట్టు, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచడానికి, సామాజిక బాధ్యత గుర్తుకు తెచ్చేందుకు కీలకంగా ఉంటాయని గుర్తుచేశారు. క్రైస్తవులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నట్టు, ప్రతి పండుగ ప్రజల్లో సౌభ్రాతృత్వాన్ని, శాంతిని నింపే అవకాశం కలిగిస్తుందన్నారు.ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు హృదయపూర్వకంగా వేడుకలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## సామాజిక మలుపుకు ప్రతీకగా
# పంచాయతీ ఎన్నికల ఫలితాలు

- గ్రామస్థాయి బీసీ చైతన్యం నాటి విజయం
- రిజర్వేషన్ పరిమితులను అధిగమించిన బీసీ నేతలు
- సమాజంలో సమానత్వం కోసం ఉద్యమం కొనసాగుతుంది


**హైదరాబాద్, డిసెంబర్ 24:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు కేవలం సాధారణ ఎన్నికల ప్రక్రియగా కాకుండా, ఒక సామాజిక మలుపుకు ప్రతీకగా నిలిచాయని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారు.బుధవారం, హైదరాబాదులోని హిమాయత్ నగర్‌లోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీ నాయకులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికలు బీసీల రాజకీయ చైతన్యం, సంఘటిత శక్తి, స్వాభిమానాన్ని వ్యక్తం చేశాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో బీసీ వాదం ప్రజల్లో ఎంత లోతుగా చేరిందో ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని ఆయన అన్నారు.తెలంగాణలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో 2,537 గ్రామపంచాయతీలు ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు రిజర్వ్ చేయబడ్డాయి. మిగిలిన 10,023 గ్రామపంచాయతీల్లో రిజర్వేషన్ కేటాయింపులు ఇలా ఉన్నాయి: ఎస్సీలకు 2,090, ఎస్టీలకు 714, బీసీలకు 2,186, జనరల్ కేటగిరీకి 5,233 గ్రామపంచాయతీలు. శాతాత్మకంగా చూస్తే, ఎస్సీలకు 20.45%, ఎస్టీలకు 6.98%, బీసీలకు 21.38%, జనరల్ కేటగిరీకి 51.18% మాత్రమే. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు కేవలం 21.38 శాతం మాత్రమే రిజర్వ్ అయిన ఈ వ్యవస్థాగత అన్యాయం, కానీ ఎన్నికల ఫలితాలు విరుద్ధంగా వెలిగాయి. బీసీలు రిజర్వ్ అయిన 2,186 సర్పంచ్ స్థానాలు మాత్రమే కాదు, జనరల్ కేటగిరీ స్థానాల్లో కూడా 2,937 స్థానాల్లో విజయం సాధించి, మొత్తం 5,123 (50.11%) సర్పంచ్ స్థానాలు గెలుచుకున్నాయి. ఈ విజయాన్ని బీసీ వాదం పెద్ద ఎత్తున పనిచేసి సాధించిందని ధనుంజయ నాయుడు గుర్తుచేశారు.

# రైతుకే భరోసా

- ధాన్యం కొనుగోలులో వేగం
- కాంగ్రెస్‌తో అభివృద్ధి



**అశ్వారావుపేట, డిసెంబర్ 24 :** అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేగవంతమైన కొనుగోలు చేపడుతున్నామని సర్పంచ్ పాయం శ్రీదేవి (అప్పారావు) తెలిపారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జూపల్లి రమేష్ బాబు, చెన్నారెడ్డి, వల్లపు రాంబాబు సహకారంతో సర్పంచిగా గెలుపొందిన తాము, ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడవల్లి పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఉప సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించిన సర్పంచ్, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో ఆలస్యం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, ధాన్యం ఎత్తివేత సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర దక్కాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని సర్పంచ్ పాయం శ్రీదేవి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆశీస్సులతో గుమ్మడవల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, రైతు సంక్షేమమే కేంద్రబిందువుగా కాంగ్రెస్ నాయకుల సారథ్యంలో పని చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబా, పదిలం సత్తిబాబు, పాలపు అప్పారావు, చిమడ బోయిన చిన్న వెంకటేశ్వరరావు, షేక్ నాజిం పాషా, వల్లపు దుర్గారావు, సాయిల శ్రీను, శివరాశి సురేష్, షేక్ యాకూబ్, కొండేపాటి శ్రీదేవి, శివరాత్రి దుర్గయ్య పాల్గొన్నారు.



## నేడు ఛాంపియన్ మూవీ విడుదల

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కించిన చిత్రం 'ఛాంపియన్' గురువారం విడుదలవుతోంది. ఇప్పటికే ఇందులోని పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. ఇందులోని గిరగిర పాట ఎక్కడ చూసినా మార్మోగుతోంది. దీనిపై రీల్స్ సోషల్ మీడియాను ముంచెత్తాయి.. కేరళకుట్టి అనస్వర రాజన్ హీరోయిన్. ఈ పీరియాడికల్ స్పోర్ట్స్ యాక్షన్ మూవీ క్రిస్మస్ సందర్భంగా 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రిలీజ్ టీజర్‌ను 'సెలబ్రేషన్ ఆఫ్ ఛాంపియన్' అంటూ ఎన్టీఆర్ విడుదల చేశారు. 'ఇన్ని ఊర్లు ఉండగా.. ఈ ఊర్లోనే పడలా' అనే రోషన్ డైలాగులు ఆసక్తికరంగా ఉన్నాయి. తెలంగాణ న ఏపథ్యంలో కథను మలిచినట్లు తెలుస్తోంది. కాసర్ల శ్యామ్, చంద్రబోస్ పాటలు హైలెట్ కానున్నాయి. మిక్కి జె మేయర్ సంగీతం హత్తుకునేలా ఉంది.

## దయ్యమంటే భయం లేని వాళ్లకు ఈషా చూపించండి

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా' . శ్రీనివాస్ మన్నె దర్శకుడు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ ఫన్నీ కామెంట్స్ చేశారు. 'మీ ఫ్రెండ్స్ బ్యాచ్‌లో తనకు దెయ్యాలంటే భయం లేదని డప్పు కొట్టేవాడు ఒకడు ఉంటాడు. అలాంటి వాళ్లను కచ్చితంగా 'ఈషా'కు తీసుకెళ్లండి. భయపడకపోతే అప్పుడు గ్రేట్' అని నవ్వులు పూయించారు.





హీరోయిన్ దుస్తులను ఉద్దేశిస్తూ తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని నటుడు శివాజీ స్పష్టం చేశారు. అయితే, ఆ సందరరేలో రెండు అసభ్య పదాలను వాడినందుకు మాత్రం క్షమాపణ చెబుతున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. ఈవెంట్ నుంచి బయటకు రాగానే తాను చేసిన తప్పును గ్రహించినట్లు తెలిపారు.

# ఆడబిడ్డలకు క్షమాపణలు..

## ఆ రెండు పదాలు వాడటం తప్పే : శివాజీ

### నేను నిద్రపోయి 36 గంటలైంది..

"ఆ రోజు వేదికపై ఉన్న నా తోటి నటీనటులు, ఆడ బిడ్డలకు క్షమాపణలు. అలాంటి పదాలు దొర్లకూడదు. 30 ఏళ్ల సినీ జీవితంలో అలా మాట్లాడలేదు. రాజకీయాల్లోనూ ఏ రోజూ ఎవరినీ ఒక చిన్న మాట అనలేదు. హద్దు మీరి మాట్లాడలేదు. ఈవెంట్‌లో ఎందుకు అలా మాట్లాడానా? అని బాధపడ్డాను. బయటకు రాగానే, పొరపాటుగా మాట్లాడినట్లు గ్రహించా. అందుకు మనసూర్తిగా క్షమాపణ చెబుతున్నా. అయితే, నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు మాత్రం కట్టుబడి ఉన్నా. ఎవరికీ భయపడే పనే లేదు. ఆ రెండు పదాలు మాత్రం మాట్లాడటం తప్పు. నేను నిద్రపోయి 36 గంటలైంది. నాలో అంతర్మథనం మొదలైంది. రాజకీయాల్లోనూ తప్పు మాట్లాడని నేను ఇలా ఎలా మాట్లాడానా? అని ఆలోచిస్తూ ఉండిపోయా. అందుకే సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనలేదు. దాని నుంచి బయటకు వచ్చి నేనే ప్రెస్‌మీట్ పెడతానని నిర్మాతకు చెప్పాను. ఆయన 'ఎందుకులేండీ.. వివాదమవుతుందేమో' అని ఆయన అన్నారు. కానీ, సినిమాకు డబ్బులు తీసుకున్నందుకు నా వంతు ప్రమోషన్ చేయాలి కదా! ప్రేక్షకులు అందరూ కచ్చితంగా థియేటర్‌లో సినిమా చూడండి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థను గాఢంగా స్ప ృశించింది ఈ కథ. మనుషులు ఉన్నంత వరకూ ఈ అసమానతలు ఉంటాయి. అలాంటి మంచి కథతో 'దండోరా'ను తీర్చిదిద్దారు"

### ఎవరు ఏ డ్రెస్ వేసుకోవాలో చెప్పటానికి నేనెవర్ని..

"తెలుగు జాతి సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న చాగంటి కోటేశ్వరరావు గారు, గరికపాటిగారి సహా ఎంతో మంది తమ మాటల్లో స్త్రీ ప్రాముఖ్యత గురించి చెప్పారు. ముఖ్యంగా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ.. సినిమాల్లో ఎలా చేసినా, బయటకు వచ్చినప్పుడు మాత్రం చక్కగా ఉండాలని అభిప్రాయపడ్డారు. నేను అలా మాట్లాడానికి ప్రధాన కారణం లులూ మాల్‌లో నిధి అగర్వాల్ పడిన వేదన. కారులో కూర్చొన్న తర్వాత ఆమె పడిన ఇబ్బంది నా మైండ్‌లో నుంచి పోలేదు. ఆ తర్వాత సమంతగారిని కూడా అలాగే వేధించారు. ఒకప్పుడు రమ్యకృష్ణ గారు, జయసుధ గారు, విజయశాంతి గారు కట్టుకున్న చీరలు వాళ్ల పేరుతోనే విక్రయాలు జరిగేవి. ఫలానా డ్రెస్‌లు మాత్రమే వేసుకోవాలని నేను ఎవరికీ చెప్పలేదు. సమాజంలో ఏ రుగ్మత వచ్చినా, సినిమాల వల్లే చెడిపోతున్నారని అంటారు. సినిమా వల్లే ఈ ప్రపంచం నాశనమవు తోందనే మాటలు వింటూ ఉన్నాం. సినిమా ద్వారానే నా కుటుంబం బతుకుతోంది. నా సినిమాను ఎవరూ అనకూడదనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాల్సి వచ్చింది"

### అడిగితే బాగుండేది.. ఆవేశంగా ఫిర్యాదులు చేశారు..

"నేను తప్పుగా మాట్లాడానని అనిపించిన తర్వాత మొదటగా నా భార్యకు క్షమాపణ చెప్పాను. వెంటనే ఓ వీడియో రికార్డు చేసి, చిత్ర టీమ్‌కు పంపాను. కానీ, అనవసరంగా దీన్ని పెద్దది చేయడం ఎందుకని వద్దని చెప్పారు. అర్ధరాత్రి తర్వాత కొన్ని ట్వీట్లు చూశాను. గాయని చిన్మయి, అనసూయగారికి కొందరు ట్యాగ్ చేయడం మొదలు పెట్టారు. నావైపు తప్పు దొర్లింది కాబట్టి, వారు ఏమన్నా సర్దుకుపోవాల్సిందే. ఇంకా క్షమాపణ చెప్పాల్సి వస్తే, చెబుతాను. నా భార్య, పిల్లలు నా వల్ల ఇబ్బంది పడకూడదు. ఇన్నేళ్లలో నేను ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదు. ఆవేశంగా కొందరు 'మా'కు లేఖ రాశారు. 'శివాజీతో మాట్లాడి, క్షమాపణ చెప్పిద్దాం' అని ఎవరూ అనలేదు. ఎవరికి వారు ఏపీ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, సహా మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. 'ఏంటి అన్నా.. ఇలా మాట్లాడారు' అని ఒక్కరు కూడా అడగలేదు. అలా అడిగితే, నేను చెప్పేవాడిని కదా. ఒక్క సుప్రియ గారే ఫోన్ చేశారు. ఆమెకు కూడా క్షమాపణ చెప్పా"

### ఒక్కరైనా నిధి అగర్వాల్‌కు అండగా నిలబడ్డారా?

"లులూ మాల్ ఘటనలో నిధి అగర్వాల్ దుస్తులు పొరపాటున జారిపోయి ఉంటే, జీవితాంతం ఆ వీడియోలు ఉండిపోయేవి. ఆ సంఘటన వల్లే అలా మాట్లాడా. చిత్ర పరిశ్రమలో నా కంటే పెద్ద పదాలు ఎవరూ వాడలేదా? అమరావతి మహిళలపై బూటు కాలు వేసి తొక్కినప్పుడు నేను మాట్లాడా. జెన్-జీ కోసం మాట్లాడా. మనం మనుషులం. పొరపాట్లు జరుగుతాయి. అలాగని, నేను సమర్థించుకోవడం లేదు. నేను మాట్లాడిన రెండు మాటలు చిన్మయి గారి దగ్గర నుంచి ఉమెన్ కమిషన్ దాకా వెళ్లిపోయిందనే నా ఆవేదన. ఈనెల 27న మా దగ్గరకు రావాలని అన్నారు. నేను వెళ్తాను, వెళ్లి ఒక క్షమాపణ లేఖ ఇస్తా. అందుకు నేనేమీ సిగ్గుపడను. తెలుగు సినిమాల్లో కూడా సెన్సార్ గడప దాటి వస్తున్నాయి. అప్పుడు అలాంటి వాటిపై ఎలాంటి స్పందన ఎందుకు కనిపించలేదు? 'ఆడ పిల్లలపై ఇలా దాడి చేయటం సరికాదు' అని ఒక్కరైనా నిధి అగర్వాల్‌కు అండగా నిలబడ్డారా? మనకు బాధ్యతలు కూడా ఉంటాయి కదా! అనసూయగారు ఇందులోకి ఎందుకు వచ్చారు? ఆమెను నేను ఒక్క మాట కూడా అనలేదు. సమాజంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు నేను తప్పకుండా స్పందిస్తా. నన్ను దోషిగా సమాజం ముందు నిలబెట్టాలనుకున్న వాళ్లకు క్షమాపణలు" అని శివాజీ వివరణ ఇచ్చారు.

## నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

### నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

## షూటింగ్ విరామంలో ఫ్యామిలీతో మహేశ్ బాబు


సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, కుటుంబానికి సమయం కేటాయించడంలో ఎప్పుడూ ముందుంటారన్న విషయం మరోసారి రుజువైంది. ఈ మంగళవారం మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. షూటింగ్ హడావిడి లేకుండా పూర్తిగా రిలాక్స్ మూడ్‌లో కనిపిస్తున్న మహేష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. వైరల్ అవుతున్న ఫోటోల్లో మహేష్ బాబు చాలా సింపుల్ అయినప్పటికీ స్టైలిష్‌గా కనిపించారు. వైట్ షర్ట్, జీన్స్, తలపై క్యాప్‌తో క్యాజువల్ లుక్‌లో ఉన్న మహేష్ ముఖంలో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబంతో కలిసి గడిపే ఈ క్షణాలు ఆయనకు ఎంత రిలీఫ్ ఇస్తాయో ఆ ఫోటోలు చూస్తేనే అర్థమవుతోంది. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పూర్తిగా సాదాసీదాగా ఈ ఫ్యామిలీ గ్యాదరింగ్ జరిగింది. ఈ ఫ్యామిలీ రీయూనియన్‌లో మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్, సోదరీమణులు మంజుల ఘట్టమనేని, పద్మావతి ఘట్టమనేని సందడి చేశారు. అలాగే మంజుల భర్త సంజయ్ స్వరూప్, మేనల్లుళ్లు అశోక్ గల్లా, భారతి ఘట్టమనేని కూడా ఈ గ్యాదరింగ్‌లో పాల్గొన్నారు.




## ఆఖరికి సావే సచ్చిపోయింది

### మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు య-ువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే



ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## కాలిఫోర్నియాలో 30 మంది భారతీయుల అరెస్టు

**కాలిఫోర్నియా :** అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇమిగ్రేషన్ చెక్ పోస్టుల వద్ద బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు 49 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పేర్కొంది. వారిలో 30 మంది భారతీయులు ఉన్నట్లు తెలిపింది. వీరిలో కొందరు కమర్షియల్ ట్రక్ డ్రైవర్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులు నడుపుతున్నట్లు, మరికొందరు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అమెరికాలో ఇటీవల జరిగిన ట్రక్కు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో ట్రంప్ సర్కారు విదేశీ ట్రక్కు డ్రైవర్లకు వర్క్ వీసాలు, కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీని ఇప్పటికే నిలిపివేసింది. ప్రస్తుతం వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులను నడుపుతున్న వారిపై దృష్టిసారించింది. ఇందులోభాగంగా నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 మధ్య బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెంట్లు నిర్వహించిన ఆపరేషన్‌లో వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీట్రక్కులు నడుపుతున్న 42 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో 30 మంది భారత్‌కు చెందినవారు కాగా మిగిలినవారు చైనా, మెక్సికో, రష్యా, తుర్కియే మొదలైన దేశాలకు చెందినవారని అధికారులు వెల్లడించారు. అనంతరం కాలిఫోర్నియాలోని వాణిజ్య ట్రక్కింగ్ కంపెనీలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 'హైవే సెంటినెల్'లో మరో ఏడుగురు అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య 49కు చేరింది. వలస చట్టాల ఉల్లంఘనలను నివారించడం, దేశంలోని హైవేలను రక్షించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## రిగ్గింగ్‌తోనే పాక్‌లో అధికారం


### ప్రభుత్వంపై పాక్ ప్రతిపక్ష నేత ఆరోపణలు

**పాకిస్థాన్ :** పాక్‌లో ప్రభుత్వం (షెహబాజ్ షరీఫ్) రిగ్గింగ్ ద్వారా అధికారంలోకి వచ్చిందని ఆ దేశ ప్రతిపక్ష నేత ఫజ్లూర్ రహమాన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దాని చట్టబద్ధతను మంగళవారం ఆయన సవాలు చేశారు. "ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేశారు. బ్యాలెట్ బాక్సుల్ని మార్చారు" అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి పాలకులకు ప్రజల మద్దతు లేదని, అందుకే తమ పార్టీ వీరి నాయకత్వాన్ని అంగీకరించదన్నారు.

### పాకిస్థాన్ మిలిటరీ నాయకత్వంపై

ఇప్పటికే ఆయన పాక్ సైనిక నాయకత్వంపై కూడా విమర్శలు చేశారు. అఫ్గానిస్థాన్‌పై సైన్యం అనుసరిస్తోన్న వైఖరిని తప్పుపట్టారు. ఆ దేశంపై పాక్ నిర్వహిస్తోన్న సైనిక చర్యలు, వైమానిక దాడులను ఖండించారు. పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "మీ శత్రువును లక్ష్యంగా చేసుకొని అఫ్గానిస్థాన్‌పై దాడులు చేస్తున్నామని సమర్థించుకుంటున్నప్పుడు.. పాకిస్థాన్‌లోని తన శత్రువుపై భారత్ దాడి చేస్తే ఎందుకు అభ్యంతరం చెప్తున్నారు..?" అని రహమాన్ వ్యాఖ్యలు చేశారు. ఆయన నేతృత్వంలోని జమైత్ ఉలేమా-ఇ-ఇస్లామ్‌కు పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీలో 10 మంది సభ్యులు ఉన్నారు. గతేడాది పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ దేశవ్యాప్త నిరసనలు చేపట్టింది. మెజారిటీ స్థానాలు సాధించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అనువైన వాతావరణం లేకపోవడంతో పార్లమెంటులో ప్రతిపక్ష స్థానంలో కూర్చోవాలని పీటీఐ నిర్ణయించింది. పాక్ జాతీయ అసెంబ్లీ లోని 265 స్థానాలకు పీటీఐ మద్దతు ఇచ్చిన స్వతంత్ర అభ్యర్థులు 92 సీట్లు గెల్చుకున్నారు. కానీ, పీఎంఎల్-ఎన్, పీపీపీ కలిసి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేశాయి.

## వలసదారుల పిల్లలపై విషం కక్కిన ట్రంప్ సలహాదారు



**యూఎస్ :** వలసదారుల పిల్లలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ విషం కక్కారు. 70 ఏళ్లుగా వలసదారులకు పుట్టిన మిలియన్ల మంది పిల్లలు అమెరికాకు చేసింది తక్కువేనని వ్యాఖ్యలు చేశారు. సోమాలియా వలసదారులను ఉదాహరణగా చూపుతూ ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అందరి పైనా వ్యాఖ్యలు చేశారు. "ఇన్ని వలస సమూహాల్లో ఏ ఒక్క తరం విజయవంతం కాలేదు. వీరంతా అమెరికాకు చేసింది ఏమీ లేదు. అందుకు సోమాలియా స్పష్టమైన ఉదాహరణ. సంక్షేమ పథకాలను భారీస్థాయిలో వినియోగించుకుంటున్నారు. నేర కార్యకలాపాల్లో వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జన్మతః పౌరసత్వం కల్పించే పద్ధతిని రద్దు చేస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశాన్ని సమర్థించాలని ట్రంప్ యంత్రాంగం అమెరికా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మిల్లర్ నుంచి స్పందన వచ్చింది. తాత్కాలిక ప్రాతిపదికన లేదా అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన తల్లిదండ్రులు ఇక్కడే పిల్లల్ని కన్నప్పుడు ఆ పిల్లలకు జన్మతః లభించే పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ట్రంప్ యంత్రాంగ అప్పీలుపై కోర్టు విచారణ జరిపి ప్రభుత్వం జన్మతః పౌరసత్వంపై విధించిన ఆంక్షలు రాజ్యాంగబద్ధమైనవా, కావా అన్నది తేలుస్తుంది.

# భారత్‌తో గొడవలు కోరుకోవడం లేదు

- బంగ్లాదేశ్ ఆర్థిక సలహాదారు సలేహుద్దీన్ అహ్మద్
- భారత్ నుంచి 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం పొరుగుదేశమైన భారత్‌తో సత్సంబంధాలు మాత్రమే కోరుకుంటోందని ఆ దేశ ఆర్థిక సలహాదారు డాక్టర్ సలేహుద్దీన్ అహ్మద్ అన్నారు. ఇటీవల బంగ్లాలో భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై సలేహుద్దీన్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం భారత్ వంటి పెద్ద పొరుగుదేశంతో గొడవలు కోరుకోవడం లేదన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరిచేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించేందుకు ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ వ్యక్తిగతంగా ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇది ఇరుదేశాలకు ప్రయోజనకరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల బంగ్లాలో చెలరేగిన భారత వ్యతిరేక ఆందోళనలు పూర్తిగా రాజకీయపరమైనవని అహ్మద్ అన్నారు. వాటికి ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. ఇక, ప్రస్తుత పరిస్థితులు ఇరుదేశాల మధ్య వాణిజ్యంపై ఎలాంటి ప్రభావం ఉండదన్నారు. ఆర్థిక సహకారం బలోపేతం చేసుకోవడంలో భాగంగా భారత్ నుంచి 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భారత్‌తో సంబంధాలు దెబ్బతీసేందుకు బయటి నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాలు కాపాడుకుంటూ.. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై తాత్కాలిక ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

# ఇస్రో బాహుబలి ప్రయోగం విజయవంతం

### కక్ష్యలోకి 'బ్లూ బర్డ్ బ్లాక్-2'



**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో ఘనత సాధించింది. వాణిజ్య ప్రయోగాల్లో కీలక మైలురాయిని అందుకుంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి బుధవారం చేపట్టిన బాహుబలి రాకెట్ 'ఎల్‌వీఎం 3-ఎం6' ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగంతో అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం 'బ్లూ బర్డ్ బ్లాక్-2'ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు. ఇంతటి భారీ ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం ఇస్రోకు ఇదే తొలిసారి. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. తొలుత ఉదయం 8.54 గంటలకు ఈ ప్రయోగాన్ని షెడ్యూల్ చేశారు. అయితే, సాంకేతిక కారణాల రీత్యా 90 సెకన్ల పాటు వాయిదా వేశారు. ఉదయం 8.55.30 గంటలకు 43.5 మీటర్ల పొడవైన ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. మొత్తం మూడు దశల్లో ఈ ప్రయోగం పూర్తయ్యింది. భూమి నుంచి బయల్దేరిన 15 నిమిషాల తర్వాత 'బ్లూ బర్డ్ బ్లాక్-2' ఉపగ్రహం వ్యోమనౌక నుంచి విడిపోయి 520 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో విజయవంతంగా చేరింది. శాటిలైట్ల నుంచి నేరుగా మొబైల్ కనెక్టివిటీ అందించాలనే లక్ష్యంగా బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ చేపట్టారు. దీని సాయంతో ప్రపంచంలో ఎక్కడ ఉన్నా.. ఏ సమయానికైనా, ఎవరికైనా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, సందేశాలు, ప్రసారాలు అందించాలని అమెరికా సంస్థ భావిస్తోంది.

### అత్యుత్తమ ప్రయోగాల్లో ఒకటి : ఇస్రో

ఈ ప్రయోగం అనంతరం ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడారు. "బాహుబలి ప్రయోగం విజయవంతమైంది. శాస్త్రవేత్తలందరికీ అభినందనలు. ఎల్‌వీఎం ప్రయోగాల్లో నూరు శాతం విజయాలు సాధిస్తున్నాం. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతంగా ప్రయోగించాం. భారత భూమి నుంచి పైకెగసిన అతి భారీ రాకెట్ ఇదే. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటి. అమెరికా కస్టమర్ కోసం దీన్ని చేపట్టాం. ఇస్రో ప్రస్తుతం 34 దేశాలకు సేవలందిస్తోంది. గగన్‌యాన్ కోసం సిద్ధమవుతోన్న వేళ ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోంది. ఇస్రో చేతిలో చాలా ప్రాజెక్టులు ఉన్నాయి" అని నారాయణన్ ఆనందం వ్యక్తం చేశారు.

### ప్రధాని అభినందనలు..

ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచ వాణిజ్య ప్రయోగాల్లో భారత్ మరోసారి సత్తా చాటిందని ఇస్రోను కొనియాడారు. అంతరిక్ష రంగంలో మన దేశం అత్యున్నత స్థానానికి ఎదుగుతూనే ఉందన్నారు. ఈ విజయం ఆత్మనిర్భర్ భారత్‌వైపు మన ప్రయత్నాలను ప్రతిబింబిస్తోందంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# యూనస్ మెడకు చుట్టుకున్న హాదీ హత్య

### పారిపోవడం తప్పదంటూ హెచ్చరికలు




**ఢాకా:** రాజకీయ అస్థిరత నెలకొన్న బంగ్లాదేశ్‌లో నానాటికీ పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. యువనేత ఉస్మాన్ హాదీ హత్యలో ప్రభుత్వం ప్రమేయం ఉందన్న ఆరోపణలు తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌ను చిక్కుల్లో పడేస్తున్నాయి. అదే సమయంలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం కూడా యూనస్ సర్కారును ఇబ్బంది పెడుతోంది.

### పారిపోవాల్సి వస్తుంది జాగ్రత్త..!

యువ నాయకుడు, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఇటీవల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై హాదీ సోదరుడు తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. హాదీ హత్యలో యూనస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల హస్తం ఉన్నట్లు ఆరోపించారు. "ఉస్మాన్ హాదీని మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) చంపేశారు. ఈ ఘటనను ఉపయోగించుకొని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలు రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై వేగంగా దర్యాప్తు జరిపి హంతకులను పట్టుకోవాలి. హాదీకి న్యాయం జరగకపోతే.. మీరు కూడా ఏదో ఒకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సిన పరిస్థితి వస్తుంది జాగ్రత్త..!" అని ఉస్మాన్ హాదీ సోదరుడు ఒమర్ హెచ్చరించాడు. విద్యార్థి ఉద్యమంతో గతేడాది షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో హాదీ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ ఉద్యమంతో హసీనా దేశం వీడాల్సి వచ్చింది. ఆ పరిణామాలను ఉద్దేశిస్తూనే హాదీ సోదరుడు పరోక్షంగా యూనస్‌ను హెచ్చరించారు.

### అమెరికా ఆందోళన..

ఇదిలాఉండగా.. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో వచ్చే ఏడాది ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీనిపై అమెరికా చట్టసభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. పారదర్శక, స్వేచ్ఛాయుత విధానంలో ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కు బంగ్లాదేశ్ పౌరులకు ఉందని వారు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని పునఃసమీక్షించాలని వారు సూచించారు.



## గాలి స్వచ్ఛంగా లేదు..

### కనీసం ప్యూరిఫైయర్లపై జీఎస్టీని తగ్గించలేరా?

### కేంద్రంపై కోర్టు ఆగ్రహం


**న్యూఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ.. ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ వీటిపై జీఎస్టీ తగ్గించే అంశాన్ని ఎందుకు పరిశీలించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ దిల్లీ హైకోర్టు (%ణవశ్రీప్త్రఱ ఎజ%)లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "మనం రోజుకు 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. అలాంటప్పుడు గాలి కాలుష్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఓసారి లెక్కించండి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు సమయం ఇవ్వాలంటూ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. "వాయు కాలుష్యం వల్ల వేలాది మంది చనిపోతున్నారు. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి అవసరం. అది అందించలేనప్పుడు కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటు ధరల్లో ఉంచాలి కదా. ఇలాంటి ఎయిర్ ఎమర్జెన్సీలో జాతీయ భద్రతా చట్టం కింద తాత్కాలిక చర్యలు చేపట్టలేరా? ఎయిర్ ప్యూరిఫైయర్లపై తక్షణం మినహాయింపులు ఇవ్వలేరా?" అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై ఈ రోజే తమ స్పందన తెలియజేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ఆదేశించింది.



## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** దిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి" అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. "నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.



## కెనడాలో భారతీయ మహిళ హత్య..

**కెనడా :** కెనడాలో భారతీయ మహిళ హిమాన్షీ ఖురాన హత్యకు గురైంది. ఈ కేసులో అనుమానితుడిగా భావిస్తున్న అబ్దుల్ గఫూరీ కోసం టొరెంటో పోలీసులు గాలిస్తున్నారు. ఈనెల 19న ఖురాన అదృశ్యమైనట్లు తొలుత పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరుసటి రోజు ఓ ఇంటిలో ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా పోలీసులు దీన్ని హత్యగా పేర్కొన్నారు. ఆమెపై లైంగిక దాడి కూడా జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి అబ్దుల్ గఫూరీ (32)ని నిందితుడిగా భావిస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరిద్దరికీ ముందునుంచే పరిచయమున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కెనడాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఖురాన హత్య తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. బాధితురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. స్థానిక కెనడా అధికారుల సమన్వయంతో బాధిత కుటుంబానికి సాధ్యమైన సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించింది. హత్య దర్యాప్తునకు సంబంధించి నిందితుడిని కనుగొనేందుకు స్థానిక పోలీసులతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది.

# కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వ్యాపారంలోకి సునీల్ మిత్తల్

భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ మిత్తల్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వ్యాపారంలోకి ప్రవేశించారు. చైనాకు చెందిన హైయర్ గ్రూప్ అనుబంధ హైయర్ ఇండియాలో వాటాలను కొనుగోలు చేశారు. ఇందుకోసం ప్రముఖ ఈక్విటీ కంపెనీ వార్‌బర్గ్ పింకస్‌తో చేతులు కలిపారు. భారతీ ఎంటర్‌ప్రైజెస్, వార్‌బర్గ్ పింకస్ కలిసి 49 శాతం వాటాను కొనుగోలు చేశాయి. ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈ డీల్‌కు సంబంధించి ఆర్థిక వివరాలు మాత్రం వెల్లడి కాలేదు. దేశంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, టీవీలు, వాషింగ్‌మెషిన్లు, గృహోపకరణాలను హైయర్ ఇండియా విక్రయిస్తోంది. గడిచిన ఏడేళ్లుగా 25 శాతం సీఏజీఆర్‌తో వృద్ధి చెందుతోంది. ఈ డీల్ అనంతరం హైయర్ ఇండియాలో హైయర్ గ్రూప్‌నకు 49 శాతం వాటా ఉండనుంది. మిగిలిన 2 శాతం వాటా హైయర్ ఇండియా మేనేజ్‌మెంట్ టీమ్ వద్ద ఉంటుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారత్‌లో హైయర్ ఇండియా మరింత విస్తరిస్తుందని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఆవిష్కరణల విషయంలో హైయర్‌కు ఉన్న నైపుణ్యం, భారతీ ఎంటర్‌ప్రైజెస్ సుస్థిరమైన నెట్‌వర్క్, బ్రాండ్‌లను విస్తరించడంలో వార్‌బర్గ్ పింకస్‌కున్న బలమైన ట్రాక్ రికార్డ్ హైయర్ ఇండియా వృద్ధికి దోహదం చేస్తుందని తెలిపాయి. హైయర్



ఇండియాలో పెట్టుబడుల ద్వారా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ మార్కెట్‌లో హైయర్ ఇండియా మార్కెట్‌ను మరింత విస్తరించాలని ఇరు కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.



## బిజినెస్

# రోహిత్ శర్మ భారీ సెంచరీ

### ముంబయి ఘన విజయం

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జైపుర్ వేదికగా ముంబయి, సిక్కిం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముంబయి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు నష్టపోయి 237 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 62 బంతుల్లో సెంచరీ చేశాడు. చివరకు 155 (94 బంతుల్లో, 18 ఫోర్లు, 9 సిక్స్‌లు) పరుగులకు పెవిలియన్‌కు చేరాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో వన్డేల్లో రోహిత్ శర్మకు అత్యంత వేగవంతమైన సెంచరీ. అంతకు ముందు 2023లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో బంగ్లాదేశ్ మీద 63 బంతుల్లో శతకం బాదాడు. అంగ్రిక్ష్ రఘువంశీ (38, 58 బంతుల్లో, 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. ముషీర్ ఖాన్ (27), సర్ఫరాజ్ ఖాన్ (8) నాటౌట్‌గా నిలిచారు. సిక్కిం బౌలర్లలో అంకుర్ మాలిక్, క్రాంతి కుమార్ చెరో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు సిక్కిం బ్యాటర్లలో అశిష్ (79, 87 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించాడు. కె.సాయి సాత్విక్ (34), క్రాంతి కుమార్ (34), రాబిన్ లింబో (31) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబయి బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 2, తుషార్ దేశ్‌పాండే, తనుష్ కోటియాన్, షామ్స్ ములానీ, ముషీర్ ఖాన్ తలో వికెట్ తీసుకున్నారు.







# విరాట్ కోహ్లీ సెంచరీ

### ఢిల్లీ విజయం

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బెంగళూరు వేదికగా ఢిల్లీ, ఆంధ్ర జట్లు తలపడ్డాయి. ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ 83 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీ జట్టు 37.4 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 300 పరుగులు చేసింది. దీంతో ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 4 వికెట్ల తేడాతో ఆంధ్రపై విజయం సాధించింది. విరాట్ కోహ్లీ (131, 101 బంతుల్లో, 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) భారీ శతకం సాధించాడు. నితీశ్ రాణా (77, 55 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రియాంశ్ ఆర్య (74, 44 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. అర్పిత్ రాణా (0), రిషభ్‌పంత్ (5), ఆయుష్ బదోని (1) నిరాశపరిచారు. హర్ష్ త్యాగి (4), నవదీప్ సైనీ (5) నాటౌట్‌గా నిలిచారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు, హేమంత్ రెడ్డి చెరో రెండు, నితీశ్ కుమార్ రెడ్డి, కె.ఎస్.నరసింహ రాజు తలో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు ఆంధ్ర బ్యాటర్లలో రికీ భుయ్ సెంచరీతో (122, 105 బంతుల్లో, 11 ఫోర్లు, 7 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. షేక్ రషీద్ (31) ఫర్వాలేదనిపించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (23), హేమంత్ రెడ్డి (27), సింగుపురం ప్రసాద్ (28) ఫర్వాలేదనిపించారు. ఢిల్లీ బౌలర్లలో సిమర్జీత్ సింగ్ 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. ప్రిన్స్ యాదవ్ 3 వికెట్లు తీసుకున్నాడు. ముంబయి, సిక్కిం మధ్య జైపుర్ వేదికగా జరిగిన మరో మ్యాచ్‌లో రోహిత్ శర్మ సెంచరీతో అలరించాడు. ఓ వైపు విరాట్, మరో వైపు రోహిత్ శతకాలు బాదడంతో రో-కో అభిమానులు సంబరాలు చేసుకున్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగడం, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి కారణం. రిలయన్స్, ఐసీఐసీఐ వంటి ప్రధాన స్టాక్స్‌లో విక్రయాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, ఐటీ షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం మార్కెట్లకు సెలవు కావడంతో ట్రేడింగ్ యాక్టివిటీ కూడా అంతంతమాత్రంగానే ఉంది. సెన్సెక్స్ ఉదయం 85,533.11 పాయింట్ల (క్రితం ముగింపు 85,524.84) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు లాభాల్లో కొనసాగినప్పటికీ.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 85,342.19 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 116.14 పాయింట్ల నష్టంతో 85,408.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 35.05 పాయింట్ల నష్టంతో 26,142.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.51 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,494 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# 'ఐటీఆర్ హోల్డ్' సందేశాలపై గందరగోళం

### ఐటీ విభాగం క్లారిటీ

ఆదాయపు పన్ను చెల్లింపుదారుల్లో గందరగోళం నెలకొంది. ట్యాక్స్ రిఫండ్లను హోల్డ్‌లో పెడుతున్నట్లు ఆదాయపు పన్ను విభాగం నుంచి గత కొన్ని రోజులుగా సందేశాలు వస్తుండడమే దీనికి కారణం. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై ఆదాయపు పన్ను విభాగం క్లారిటీ ఇచ్చింది. ఐటీఆర్ ఫైలింగ్‌లో పొరపాట్లకు ఆస్కారం, స్వచ్ఛందంగా పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్‌లను సమీక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ అలర్ట్‌లు పంపించినట్లు పేర్కొంది. ఆదాయపు పన్ను విభాగం ఇటీవల పన్ను చెల్లింపుదారులకు పెద్దఎత్తున సందేశాలు పంపింది. రిఫండ్ క్లెయిమ్స్‌లో వ్యత్యాసాల కారణంగా ఐటీ రిఫండ్‌ను హోల్డ్ చేశారన్నది ఆ సందేశాల సారాంశం. డిసెంబర్ 31లోపు రివైజ్డ్ రిటర్నులు సమర్పించాలని అందులో పేర్కొన్నట్లు పలువురు సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. ఐటీఆర్ హోల్డ్‌లో పెట్టినట్లు తనకూ సందేశం వచ్చిందని, పూర్తి వివరాలు ఇ-మెయిల్‌లో పంపినట్లు అందులో ఉందని ఓ యూజర్ పేర్కొన్నాడు. అయితే అలాంటి ఇ-మెయిల్ ఏదీ తనకు రాలేదని తెలిపాడు. తీరా పోర్టల్‌లో చూస్తే 'మీ రిఫండ్ మీ ఖాతాలో క్రెడిట్ అయ్యింది' అని చూపిస్తోంది అని రాసుకొచ్చారు. పన్ను చెల్లింపుదారుల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఆదాయపు పన్ను విభాగంవివరణ ఇచ్చింది. నడ్జ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ సందేశాలు పంపినట్లు పేర్కొంది. కొందరు అర్హత లేకున్నా తప్పుడు మినహాయింపులు చూపించి రిఫండ్ కోసం క్లెయిమ్ చేసుకున్నారని గుర్తు చేసింది. ఈ క్రమంలోనే ఐటీఆర్‌లో పేర్కొన్న మినహాయింపులను స్వచ్ఛందంగా సరిచూసుకోవాలన్న ఉద్దేశంతో ఈ సందేశాలు పంపినట్లు ఆదాయపు పన్ను విభాగం పేర్కొంది. అవసరమైతే 2025 డిసెంబరు 31లోగా సవరించిన ఐటీఆర్‌లు దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. మినహాయింపు క్లెయిమ్‌లు సరిగ్గా ఉంటే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని వివరించింది.




# మాకు కోచ్ ఒకటే చెప్పారు : షెఫాలీ వర్మ

శ్రీలంక మహిళల జట్టు ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా మంగళవారం విశాఖపట్నం వేదికగా భారత్‌తో రెండో టీ20లో తలపడింది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత మహిళల జట్టు కేవలం 11.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓపెనర్ షెఫాలీ వర్మ అద్భుతంగా రాణించింది. 69లి పరుగులతో (34 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పటికే మొదటి మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్‌ఇండియా ఈ సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ అనంతరం షెఫాలీ వర్మ మాట్లాడారు. 'నాకు బౌలింగ్ చేయడమంటే చాలా ఇష్టం. కోచ్ అమోల్ మజుందార్ మాకు ఎప్పటికీ ఓ విషయం చెబుతుంటారు. జట్టులో అందరూ బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలంటారు. నెట్స్‌లో మేమంతా బౌలింగ్ చేస్తుంటాం. స్మృతి మంధాన, నేను, జెమీమా రోడ్రిగ్స్ నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తుంటాం' అని షెఫాలీ వివరించారు.



# బిహార్.. 574 పరుగుల రికార్డ్ స్కోర్

### సూర్యవంశీ డబుల్ సెంచరీ మిస్

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బిహార్, అరుణాచల్ ప్రదేశ్ రాంచీ వేదికగా తలపడుతున్నాయి. టాస్ గెలిచిన బిహార్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో రికార్డు స్థాయిలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగులు చేసింది. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక స్కోర్. ఇంతకుముందు ఆ రికార్డ్ తమిళనాడు పేరిట ఉంది. ఆ జట్టు 21 నవంబర్ 2022లో అరుణాచల్ ప్రదేశ్ మీద నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 506 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ రికార్డ్‌ను బిహార్ బ్రేక్ చేసింది. రెండు సందర్భాల్లోనూ ప్రత్యర్థి జట్టు అరుణాచల్‌ప్రదేశ్ కావడం గమనార్హం. బిహార్ బ్యాటర్లలో వైభవ్‌సూర్యవంశీ (190, 84 బంతుల్లో, 16 ఫోర్లు, 15 సిక్స్‌లు), ఆయుష్ లోహరుక (116, 56 బంతుల్లో, 11 ఫోర్లు, 8 సిక్స్‌లు), సకిబుల్‌గని (128, 40 బంతుల్లో, 10 ఫోర్లు, 12 సిక్స్‌లు) సెంచరీలతో చెలరేగిపోయారు. పీయూష్ సింగ్ (77బీ 66 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీ సాధించాడు. దీంతో బిహార్ జట్టు భారీ స్కోర్ చేయగలిగింది. బిహార్ బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ 36 బంతుల్లో సెంచరీ చేస్తే, సకిబుల్ గని 32 బంతుల్లోనే శతకం బాదాడు.



### ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ..

అహ్మదాబాద్ వేదికగా కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో జారండ్ తరఫున బరిలోకి దిగిన ఇషాన్ కిషన్ 33 బంతుల్లో సెంచరీ సాధించాడు. అతడు చివరికి 39 బంతుల్లో 125 పరుగులు సాధించి పెవిలియన్‌కు చేరాడు. ఇందులో 7 ఫోర్లు, 14 సిక్స్‌లు ఉన్నాయి. జారండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 412 పరుగులు చేసింది. కర్ణాటకకు 413 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



# భారీగా పెరిగిన బంగారం ధర

### 10 గ్రాముల ధర రూ.1.41లక్షలు పైనే

**హైదరాబాద్:** దేశీయ మార్కెట్‌లో రోజురోజుకు బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల బంగారం ధర రూ.1,41,150కు చేరుకుంది. అటు వెండి కూడా పరుగులు పెడుతోంది. కేజీ ధర ఏకంగా రూ.2,25,393 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఔన్సు బంగారం ధర 4,495 డాలర్లు, వెండి ధర 72.22 డాలర్లకు చేరింది. నేటి ట్రేడింగ్‌లో ఒక దశలో బంగారం ధర ఏకంగా 4500 డాలర్లను దాటడం గమనార్హం. ఈ ఉదయం స్పాట్ మార్కెట్‌లో ఔన్సు పసిడి ధర 4,507.27 డాలర్లకు చేరింది. ఈ ఏడాదిలో ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70శాతం వరకు ఎగబాకింది. వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో బంగారం, వెండిని సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తున్నారు. దీంతో ఈ లోహాల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కూడా బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com